17
సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
మంగళవారం | 12 డిసెంబర్ 2023 | పేజీలు 8

# గంగమ్మ ఆలయ పనులు వేగవంతం చేయండి

## :టిటిడి చైర్మన్ భూమన


ఆలయ పనులు పరిశీలిస్తున్న టీటీడీ చైర్మన్ భూమున కరుణాకర్ రెడ్డి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

శ్రీతాతయ్యగుంట గంగమ్మ దేవాలయ అధునీకరణ పనులను వేగవంతం చేయాలని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ఆదేశించారు. సోమవారం గంగమ్మ ఆలయంలో చేపడుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడి భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేనివిధంగా పనులు చేపట్టాలన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న కరుణాకర్ రెడ్డికి ఆలయ చైర్మన్ కట్ట గోపి యాదవ్, ఈ ఓ మమత స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆలయ అర్చక బృందం ఆశీర్వదించి అమ్మవారి చంద్ర ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, వైసీపీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, దొడ్డారెడ్డి శంకర్ రెడ్డి, దొడ్డారెడ్డి ముని శేఖర్ రెడ్డి, తొండమనాటి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

# ఏనుగుల గుంపు బీభత్సం



## రైతులు గగ్గోలు

- ఏనుగులను మళ్లించడంలో అటవీ శాఖ విఫలం
- కన్నీరు మున్నీరు అవుతున్న రైతన్నలు



**వి.కోట, మేజర్‌న్యూస్:**

గత నెల రోజులుగా అటవీ సరిహద్దు పంట పొలాల్లో చొరబడుతున్న ఏనుగుల దాడులతో పంటలకు అపార నష్టం కలుగుతున్నాయి.పూత కోత దశ పంటలను నేలమట్టము చేస్తు అన్నదాతలకు కన్నీళ్లు మిగుల్చుతున్నాయి.ఆదివారం రాత్రి మండలంలో ఏనుగుల మంద పంట పొలాలపై విరుచుకు పడ్డాయి.తొక్కితిని ధ్వంసం చేస్తున్నాయి. మండల పరిధిలో 14 ఏనుగుల గుంపు నెల ...2లో...

### సీఎం జగన్ చొరవతోనే

# నియోజకవర్గ అభివృద్ధి

- మళ్ళీ సీఎం జగన్మోహన్ రెడ్డి
- గతం కంటే ఎక్కువ సీట్లు వస్తాయి
- ఎప్పుడు జరగని అభివృద్ధి చేశా



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**

సీఎం జగన్ చొరవతోనే పుంగనూరు నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశానని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆయన సోమవారం రొంపిచెర్ల మండలంలో రూ. 10 కోట్లతో నిర్మించిన వివిధ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇచ్చేందు కు విద్యుత్ సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, మురికి నీటి కాలువలు నిర్మించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో త్రాగునీటి ...2లో...

# డీకేటి భూమి..

## ఇకపై మీ సొంత భూమి..

- 15 ఎకరాల భూమి.. 23 మంది లబ్ధిదారులకు శాశ్వత భూ హక్కు
- అరిగిలవారిపల్లి భూ పంపిణీలో.. తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- ఇచ్చిన మాటకు కట్టుబడే ప్రభుత్వం..



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

ఇప్పటి వరకు ప్రభుత్వ భూమిగా పరిగణలో ఉన్న డీకేటీకి అర్హత కలిగిన లబ్ధిదారులకు శాశ్వత హక్కులు కల్పిస్తూ సీఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రా త్మకమని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చంద్ర గిరి మండలం పనబాకం పంచాయతీ అరిగిలవారిపల్లిలో భూ పంపిణీ పథకం కింద లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. పండుగ వాతావరణంలో సాగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజర య్యారు. ఆయన చేతుల మీదుగా 23 మంది లబ్ధిదారులకు 15 ఎకరాల భూమికి శాశ్వత పట్టాలను అందజేశారు. అన్నదాతల ముఖాల్లో ఆనందం వెల్లి విరిసింది. అంతకుముందు ...2లో...

### ప్రజలకు మంచిచేశాం...

# ప్రజల్లోనే ఉన్నాం

- టీడీపీలా దోచుకోవడం, దాచుకోవడం చెయ్యలేదు
- గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంత్రి రోజా



**పుత్తూరు, మేజర్‌న్యూస్:**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు మంచి చేశామని, ప్రతి నిత్యం ప్రజల్లోనే ఉన్నామని, తెలుగుదేశం పార్టీ నాయకులు వలె ప్రభుత్వ ధనాన్ని దోచుకోవడం, దాచుకోవడం చెయ్యలేదని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు ఆర్.కె.రోజా అన్నారు. పుత్తూరు మున్సిపాలిటీ పిళ్ళారిపట్టు సచివాలయం పరిధిలో పిళ్ళారిపట్టు, ...2లో...

# బాబుతోనే భవిష్యత్తు

- ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్



**పలమనేరు, మేజర్‌న్యూస్:**

బాబుతోనే మన భవిష్యత్ బాగుంటుందని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. ఇంటింటికి తెలుగుదేశం, బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన పలమనేరు మున్సిపల్ పరిధిలోని బోరెడ్డిపల్లి కాలనీ, ఫాదర్ బంగ్లా,టీ.ఎస్. అగ్రహారంలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని వచ్చేది మేమే.. అభివృద్ధి చేసేది మేమేనంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరించడంతో ...2లో...

# ఏనుగుల గుంపు...

(మొదటిపేజీ తరువాయి)

రోజులుగా ఏనుగులు వచ్చాయి.తోటకనుమ,కొమ్మర మడుగు,నాగిరెడ్డిపల్లి, వేంకటేపల్లి,గ్రామ పంట పొలాల గుండా కృష్ణాపురం,ఎడగురికి,కోడగల్లు,సికార్లపల్లి వైపు వెళుతున్న 14 ఏనుగుల గుంపు తదితర అటవీ సరిహద్దు గ్రామల పంటపొలాల్లోకి చొరబడుతున్నాయి.పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయి.ఈ క్రమంలో ఆదివారం రాత్రి పలు గ్రామాలకు చెందిన రైతులు యొక్క పంట పొలాలను పూత మరియు కోత దశలో ఉన్న పంటలపై గజరాజులు వీర విహారం చేశాయి.ఉదయం కోత కోద్దామనుకొని వెళ్లిగాతోట నేలమట్టమయింది రైతు కన్నీటి పర్యంతమయ్యారు.పంటలు కోస దశలో పూతదశలో ఉండగా ఏనుగుల గుంపు తోటపై పడి తిని తొక్కి ధ్వంసం చేశాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సీకర్లపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం రెండెకరాల్లో టమోటా పంట చేశాడు. పంట పూత పిందె దశలో రాత్రి ఏనుగుల గుంపు పంటపై విరుచుకుపడి నేలమట్టం చేసితీవ్ర నష్టాన్ని మిగిల్చింది.గజరాజులు నెల రోజులుగా రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.ఎప్పుడు ఏ పంటపై పడి ధ్వంసం చేస్తాయో అన్న భయాందోళన రైతుల్లో నెలకొంది. సంబంధిత అటవీ శాఖ అధికారులు సత్వరం స్పందించి ఏనుగులు పంట పొలాలపైకి రాకుండా చర్యలు చేపట్టి పంట నష్టపరిహారాన్ని అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఏనుగులు ధ్వంసం చేయడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు.ఏనుగుల గుంపు సంచారం ఉండటంతో ప్రజలు, రైతులు ఎప్పుడు దాడి చేస్తాయోమోనని భయంతో వణికిపోతున్నారు. ఫారెస్ట్ అధికారులు స్పందించి ఏనుగులను అడవిలోకి తరిమివేయాలని విజ్ఞప్తి చేశారు.

# సీఎం జగన్ చొరవతోనే...



(మొదటిపేజీ తరువాయి)

కుళాయిల ద్వారా ఇచ్చేందుకు ట్యాంక్ లను నిర్మించామని అన్నారు. అలాగే సీఎం జగన్మోహన్ రెడ్డి నియోజక వర్గం నుంచి నీరు ఇస్తామని గొప్ప మనసు చాటుకున్నారని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జగన్ ను మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో గతం కంటే ఎక్కువ సీట్లతో మళ్లీ సీఎం గా జగన్ గెలుస్తారని తెలిపారు. వైఎస్సార్సీపీ పాలనలో ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో ఎన్ని పార్టీలు కలిసి వచ్చిన మళ్ళీ అధికారం వైఎస్సార్సీపీదేనని తెలిపారు. రొంపిచెర్ల గ్రామపంచాయతీలో ముస్లీంలకు షాదీమహల్ ను నిర్మించడం జరిగిందన్నారు. అలాగే మెరుగైన విద్యుత్ సేవలు అందించడానికి గ్రామాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ లను నిర్మించామని అన్నారు. ప్రజలకు ఏలాంటి సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్య్రక్రమంలో డీఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రభావతి, డీపీఎమ్ఓ హర్షవర్ధన్, విద్యుత్ శాఖ ఈఈ శ్రీనివాస మూర్తి, డీఈఈ నరేంద్ర, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు దేవులపల్లి హరినాథ రెడ్డి, ఎంపీడీఓ రాజేంద్ర, తహసీల్దార్ అమరనాథ్, ట్రాన్స్ కో ఏఈ రాంప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీ కమలాకర్ రెడ్డి, సర్పంచ్ లు ఇబ్రహీం ఖాన్, జీవలత, ప్రసాద్ నాయుడు, సుధారాణి, నాగిరెడ్డి, అరుణమ్మ, వైఎస్సార్సీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, కోటా వెంకటరమణ, హరికృష్ణా రెడ్డి, కమలాకర్ రెడ్డి, యర్రంరెడ్డి, యుగంధర్ రెడ్డి, బాలాజీ, చిన్న నాగరాజ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మద్యం అమ్మకాల నగదు సకాలంలో బ్యాంకులో చెల్లించాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:**



మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన నగదును సకాలంలో బ్యాంకులలో జమ చేయాలని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణశాస్త్రి అన్నారు. ఆయన సోమవారం రొంపిచెర్లలోని మద్యం దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ మద్యం విక్రయించిన నగదును మరుసటి రోజు ఉదయం బ్యాంక్‌లో జమ చేయాలన్నారు. అలా చేయక పోతే సూపర్వైజర్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాటిల్ టు బాటిల్ తనిఖీ చేయండి వలన సిబ్బంది ఎలాంటి పొరపాట్లు చేయలేరని అన్నారు. ఆన్లైన్‌లో మద్యం స్టాకును ను షాప్ లో స్టాక్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెరిఫికేషన్ ఆఫీసర్లు నాగరాజు, లోకనాథం, సూపర్వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలోనే కొత్తపేట అభివృద్ధి చెందింది



**కుప్పం, మేజర్ న్యూస్:**

వైసీపీ ప్రభుత్వంలోనే కొత్తపేట అభివృద్ధి చెందడం జరిగిందనీ మున్సిపల్ వైస్ చైర్మన్ మునుస్వమి పేర్కొన్నారు.కుప్పం మున్సిపాలిటీలోని కొత్తపేట 14,15 వార్డులకు సంబంధించిన సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి.. కార్యక్రమంలో భాగంగా కొత్తపేట ఇంచార్జ్ మరియు వైస్ ఛైర్మన్ మునస్వామి ,15 వ వార్డు కౌన్సిలర్ తిలగవతి ఆద్వర్యంలో సుమారు 27 కోట్లు అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మన ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్‌లు కొత్తపేట అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ,సౌకర్యాలు అందించ డానికి తాము ముందుంటామని అదేవిధంగా మునస్వామి కి అన్ని విధాలుగా తోడుంటామని తెలియజ ేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగన్న, గణపతి, నాగరాజు, స్థానిక నాయకులు మంజు మునిస్వామి దేవా స్థానిక సచివాలయ కన్వీనర్లు బూతు ఏజెంట్లు వైఎస్ఆర్సిపి వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం శ్రీ వరసిద్ధుని సేవలో పలువురు ప్రముఖులు



**ఐరాల, మేజర్‌న్యూస్:**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని హైదరాబాద్ కూకట్ పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణా రావు, ఇన్ఫో సీస్ అధినేత సుధానారా యణ మూర్తి లు వేరు వేరు వేరుగా దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి,అర్చకు లు,వేదపండితులు రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికినారు. తరువాత వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి అశ్వరచన మండపంలో వేదపండితుల చే అశ్వర చన చేసిన అనంతరం వారికి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ మోహన్ రెడ్డి ,ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి చేతుల మీదుగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపర్ డెంట్ వాసు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పులి గుంటిశ్వరుడు కల్యాణోత్సవం

**పెనుమూరు, మేజర్ న్యూస్:**



స్వయంభులో పులి గుంటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం అత్యంత వైభవంగా శ్రీ పార్వతి దేవి సమేత పులిగుంటిశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా చేపట్టారు. ఉదయం నుండి ఆలయ ప్రాంగణంలో పెళ్లి మండపాన్ని ప్రత్యేక పూలతో, పచ్చ తోరణాలతో ఎంతో ముస్తాబుగా పందిరిని అలంకరించారు. అదేవిధంగా ఉత్సవమూర్తులైన శ్రీదేవి సమేత పులిగుంటిశ్వర స్వామి వారికిని ప్రత్యేక పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. అర్చకుల

# డీకేటి భూమి..

(మొదటిపేజీ తరువాయి)

గ్రామ ప్రజలు తుడా ఛైర్మెన్‌కు ఘనంగా స్వాగతం పలికారు.

**కుటుంబ ఆర్థిక ప్రగతికి దోహదం..**

ప్రతి కుటుంబ ఆర్థిక ప్రగతికి సీఎం జగన్ అమలు చేసిన పథకాలు దోహదం చేశాయని తుడా ఛైర్మెన్, చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. అమ్మ ఒడి, చేదోడు, చేయూత వంటి తదితర పథకాలు అమలులో సీఎం జగనన్న చొరవ గర్వకారణమన్నారు. భూ పంపిణీ కార్యక్రమంలో మొదటగా చంద్రగిరి నియోజకవర్గం అరిగిల వారిపల్లిలో శ్రీకారం చుట్టనున్నారు. పంపిణీ చేసిన భూ విలువ రూ.3 కోట్ల వరకు ఉంటుందని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే ప్రభుత్వంగా వైఎస్ఆర్సీపీ ని అభివర్ణించారు. ఒక్క పనాబాకం పంచాయతీకి రూ. 9 కోట్ల వరకు నిధులు కేటాయించామని స్పష్టం చేశారు. సీసీ రోడ్లు, కాలువలు, సమావేశ మందిరం తదితర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కృషి చేశారు. అభివృద్ధి చేయలేదన్న వారికి మీరే సమాధానం చెప్పాలని సూచించారు. సీఎం జగన్ ఆశయ సాధనకు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా ప్రజా క్షేత్రంలో అంకిత భావంతో పనిచేస్తానని వెల్లడించారు. 2024 ఎన్నికల్లో ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

**బుడబుక్కలోల్ల వలె..**

ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టేందుకు బుడబుక్కలో ల్ల వలె వచ్చి మాటలు చెబుతుంటారు.. అయినా ఎవరు ప్రజల్లో ఉన్నారు.. ప్రజల కోసం ఎవరు పనిచేస్తున్నారని.. ప్రజలకు తెలుసన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులు వచ్చినా అండగా నిలుస్తామని.. పండుగలలో నియోజకవర్గ ప్రజానీకంతో కుటుంబ సభ్యుల్లా సంతోషం పంచుకుంటామని వెల్లడించారు. గతంలో ప్రజలు అవకాశం ఇచ్చినా రుణ మాఫీ, ఇంటికో ఉద్యోగం, డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ వంటి హామీలు ఇచ్చి నెరవేర్చని వైనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు మంచిచేశాం...

(మొదటిపేజీ తరువాయి)

పిళ్ళారిపట్టు హరిజనవాడ ఆంజనేయ పురంలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు మంత్రికి ఘన స్వాగతం పలికి ఇంటింటా మంగళహారతులతో ఆశీర్వదించారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధి పనులను మంత్రిగారు వివరించారు. జగనన్న పాలన దేశానికి ఆదర్శంగ నిలుస్తుందని వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చినట్లు చెప్పారు. వలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలు ఇంటి గుమ్మం వద్దకే అవినీతికి తావులేకుండా వస్తున్నాయని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయానికి రూ.20 లక్షల ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుండగా, ఆ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల సమయంలో పలు హామీలు గుప్పించే చంద్రబాబు నాయుడు తర్వాత ప్రజలను మోసం చేయడం ఆయన నైజమన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలంటే రాష్ట్రానికి జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, ఇందుకు ప్రజలంతా జగనన్నను సీఎం గాను, నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యాక్రమంలో పుత్తూరు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, జే సి ఎస్ పార్టీ కన్వీనర్, వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్, ఆలయ పాలకమండలి సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# బాబుతోనే...

(మొదటిపేజీ తరువాయి)

పాటు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రోడ్లు అధ్వానంగా ఉండడాన్ని పలువురు ఆయన దృష్టికి తీసుకురాగా దానిపై వారికి ఆయన వివరించారు. గత ప్రభుత్వ హయాంలో సిప్ (క్రిటికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రామ్) ప్రాజెక్ట్ ద్వారా మునిసిపల్ పరిధిలోని అన్ని ప్రాంతాలల్లో రహదారులను పూర్తిచేయాలనే ఉద్దేశంతో రూ.50 కోట్లతో అప్పట్లోనే మంజూరు చేయించామని ఆయన వారికి వివరించారు. రానున్న ఎన్నికలలో తనను ఆదరించాలని మీరు కోరిన పనులను పూర్తి చేయించే బాధ్యత తాను తీసుకుంటానని వారికి ఆయన హామీ ఇచ్చారు. ఇక పలువురు తమ పెన్షన్లను కట్ చేశారని, మరి కొంతమంది టిడిపి సానుభూతిపరులు కావడంతో తమ ఇళ్ళ బిల్లులను ఆపేసారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటిపై స్పందించిన ఆయన భవిష్యత్తులో అన్ని కార్యక్రమాలను తప్పక పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ %టావీజ% చైర్మన్ రామచంద్ర నాయుడు, పట్టణ అధ్యక్షులు ఆర్బీసీ కుట్టి,ప్రధాన కార్యదర్శి గిరిబాబు, నాయకులు సుబ్రహ్మణ్యం గౌడు, ఖాజా, గ్యాస్ నాగరాజు, మదన్, శ్రీధర్, సుబ్బు, సుబ్రహ్మణ్యం, సురేంద్ర,నరేష్, సోము, విజయ్,లోకముర్తి, మోహన్, గోవింద్ గౌడ్, రెడ్డెప్పలతో పాటు జనసేన నాయకులు నాగరాజు, రమేష్, మాధవ మరియు పలమనేరు, గంగవరం మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శుభమస్తు 3వ లక్కీడ్రా విజేత శిరీష



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
తిరుపతి నగర పరిధిలోని ప్రముఖ షాపింగ్ మాల్ శుభమస్తు వారు నిర్వహిస్తున్న పెద్ద పండుగలు పెద్ద పెద్ద కార్లు రోజుకో స్కూటర్ స్కీం లో భాగంగా మూడవ రోజు లక్కీ డ్రా విజేతగా తిరుపతి నగరానికి చెందిన శిరీష గెలుపొందారు. ఈ మేరకు నిర్వహించిన లక్కీ డ్రా ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు సామంచి శ్రీనివాస్, భాను ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా కూపన్ తీయడం జరిగింది. షాపింగ్ మాల్ నిర్వాహకులు మాట్లాడుతూ డిసెంబర్ 8 నుండి జనవరి 14వ తేదీ వరకు 37 రోజులపాటు ప్రతిరోజు లక్కీ డ్రాలో శుభమస్తు ఖాతాదారులు బహుమతులు పొందే అవకాశం ఉందన్నారు. 37 ఎలక్ట్రిక్ స్కూటర్లు, రెండు కార్లను ఖాతాదారుల కోసం బహుమతుల రూపంలో అందించడం జరుగుతుందన్నారు.

## పురవీధుల్లో ఊరేగిన అయ్యప్ప స్వామి



**కార్వేటినగరం( మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీ నవగ్రహ ఆలయం వద్ద ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి అయ్యప్ప స్వామి పటాన్ని పూర్వ వీధుల్లో ఊరేగించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్టు దారుణం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గం తరపునతీవ్రంగా ఖండిస్తున్నాం. కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేసిన జనసేన పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు విజయ్, కార్వేటి నగరం మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, జిల్లా కార్యక్రమ కమిటీ సభ్యులు భానుచంద్రారెడ్డి, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కార్వేటి నగరం టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షుడు టౌన్ కమిటీ ప్రధాన కార్యదర్శి మహేంద్ర, కార్వేటినగరం మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్, టౌన్ కమిటీ నాయకులు చంద్ర, నియోజకవర్గం ఇంచార్జి సతీమణి స్రవంతి రెడ్డి పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత సంజీవ్ గోయెంకాకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే



**రేణిగుంట మేజర్ న్యూస్ :** ఆర్ పి ఎస్ జి మల్టీ నేషనల్ కంపెనీ అధినేత సంజీవ్ గోఎంక కు స్వాగతం పలికిన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. సోమవారం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఆయనకు శాలువాతో సన్మానించి పుష్పగుచ్చంతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం సంజీవ్ గోఎంకా తో పాటు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీవారి దర్శనార్థం తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

# ఆయుర్వేదం ప్రపంచానికి దిక్సూచిగా మారాలి

**- ఆయుర్వేద విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కృషి**
**- జేఈవో సదా భార్గవి**




**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఆయుర్వేద వైద్యులు ప్రణాళికాబద్ధంగా పరిశోధనలు చేసి ప్రపంచానికి దిక్సూచిగా మారాలని టీటీడీ జేఈవో సదా భార్గవి (విద్య, వైద్య) ఆకాంక్షించారు. ఎస్వీ ఆయుర్వేద కళాశాలలో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సిఎంఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా జేఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి ఆదేశాల మేరకు కళాశాలలో డిసెంబరు 16వ తేదీ వరకు సిఎంఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో 12 మంది ప్రముఖ వైద్య నిపుణులతో పాటు, ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, త్రిపుర, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర వంటి దాదాపు 10 రాష్ట్రాలకు చెందిన ఆయుర్వేద వైద్యులు, ఎస్వీ ఆయుర్వేద కళాశాల పూర్వ విద్యార్థులు పాల్గొంటున్నట్లు చెప్పారు. పాశ్చాత్య సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఆయుర్వేదం చికిత్సా పద్ధతులను, సూత్రాలను పరిశీలించి నూతన ఆవిష్కరణలతో భారతదేశ ఔన్నత్యాన్ని చెప్పాలన్నారు. విద్యార్థులు అంకితభావంతో, త్రికరణశుద్ధిగా కృషిచేసి ఆయుర్వేదాన్ని అర్థం చేసుకోవాలన్నారు. మన పూర్వీకులు మనకు అందించిన వేదాలలో ఆయుర్వేదం అపూర్వమైందన్నారు. అనేక ప్రాచీన అంశాలను ఆధునిక శాస్త్రంతో సమన్వయం చేసి, మంత్రార్థాలు వాటి వివరణను తెలియజేశారన్నారు. వేద అంశాలపై వివిధ శాస్త్రాలకు సంబంధించిన వారు పరిశోధన చేయడం వల్ల ఆధునిక సమాజానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దక్షిణ భారత దేశంలో టీటీడీ ఆధ్వర్యంలో ఆయుర్వేద విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. టీటీడీ చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేషశైలేంద్ర మాట్లాడుతూ, పంచకర్మ చికిత్సకు బయట ఆసుపత్రుల్లో దాదాపు రూ.1.5 లక్షలు అవుతుందని, ఎస్వీ వైద్యశాలలో పంచకర్మ చికిత్స ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్వీ ఆయుర్వేద ఫార్మసి నుండి ఇప్పటికే రెండు ఉత్పత్తులు రోగులకు టీటీడీ అందుబాటులోనికి తీసుకువచ్చిందని, త్వరలో మరిన్ని ఆయుర్వేద ఔషదాలు ఎస్వీ ఆయుర్వేద ఫార్మాసీ నుండి అందుబాటులోనికి తోసుకురానున్నట్లు వివరించారు. ఎస్వీ పిజియో థెరపి కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవీ లత మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా ఆయుర్వేద కళాశాల ఎంతగానో అభివృద్ధి చెందినట్లు తెలిపారు. ఆయుర్వేదం ద్వారా సమాజానికి విశిష్ట వైద్య సేవలు అందించే అవకాశం ఉందని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుదీక్షిత్ మాట్లాడుతూ, భారతదేశ సమగ్రాభివృద్ధికి ఆయుర్వేదం ఎలా తోడ్పడుతుందో తెలియజేశారు. ధన్వంతరి ఆవిర్భావం, జాతీయ ఆయుర్వేద దినోత్సవం మొదలైన కార్యక్రమాలను కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు ఆయుర్వేదంలో నూతన పరిశోదనలు, ఆవిష్కరణలు తెలుస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈవో భాస్కర్ రెడ్డి, ఆయుర్వేద కళాశాల నోడల్ అధికారి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పందనకు 65 ఫిర్యాదులు

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**



స్పందనలో వచ్చిన ఫిర్యాదులను మొదట ప్రాధాన్యతగా వాటిని పరిష్కరించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని పరిపాలన ఎస్పి వెంకట్రావు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన ఎస్పి వెంకట్రావు, నేర విభాగం ఎస్పి విమల కుమార్ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. స్పందనకు 65 ఫిర్యాదులు అందాయని, ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటిపై సానుకూలంగా స్పందించి, ప్రతి ఒక్కరి కేసు విషయాలను అడిగి తెలుసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు ఇతరత్రా కారణాలతో ప్రజలు ఫిర్యాదులు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువు లోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని, సుదూర ప్రాంతాల నుండి ప్రయాసపడి ఎస్పీ కార్యాలయానికి రాలేని వృద్ధులు, మహిళలు వారి పరిధి పోలీస్ స్టేషన్ల నందు పిర్యాదు చేయవచ్చని, వాటిని కూడా స్పందన ఫిర్యాదు లాగానే పరిగణించి వారి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## రష్ లో మెడికర్ ఐ సి యు ప్రారంభించిన స్వామీజీ

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్**



భూమ్మీద నడయాడే దైవస్వరూపులు వైద్యులు అని ఉడిపి పలిమారు మాత పీఠాధిపతి శ విద్యాధి శ తీర్థ పేర్కొన్నారు. సోమవారము తిరుపతి లోని రష్ మల్టీ సూపర్ స్పెషాల్ హాస్పిటల్ లో మెడికల్ ఐ.సి.యును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుషోర్తాలైన ధర్మార్థ కామ మోక్షాలు సాధించాలంటే ఆరోగ్యము అత్యావశ్యకము అని వివరించారు. పేదలకు ఉచితంగా లేద కనీస రుసుములతో వైద్యము చేస్తే దాని ఫలిథము పును ర్జనలోనే కాకుండా, ఈ జన్మలో కూడా ఫలితాలు కనబడతాయన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎమ్ఎన్ మరియు రష్ అథినే త డా., సిపాయి సుబ్రమణ్యాము మాట్లాడుతూ మెడికల్ ఐ సి యు ,మెడికల్ స్పెషలిస్ట్, సెఫాలజీ న్యూరో ఫిజిసియన్ సేవలు అందుబాటు లోకి తెస్తు న్నట్టు తెలిపారు మత్తుపదార్థాల నిద్రమాత్రలు, పురుగుమందు తాగినవారు, పాముకాటుకు గురైన వారు, పక్షవాతము, ఊపిరితిత్తుల నెమ్ము , ఆస్మా, డయాలసిస్ తదితర వాటికి వెంటిలేటర్ తో కూడిన ఐ సి యు లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ కీర్తి సాగర్ రెడ్డి, డాక్టర్ మౌన రెడ్డి, వివి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం

**- శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం**
**- డీఎస్పీ భీమారావు**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** కార్తిక సోమవారం చివర వారం కావడంతో శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం శివయ్య భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి డిఎస్పి భీమారావు విచ్చేసి సుమారు 500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా డీఎస్పీ భీమవరం మాట్లాడుతూ శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి భక్తులకు అన్నదానం చేయటం చాలా సంతోషంగా ఉందని ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్న మునికృష్ణ రెడ్డిని, అభినందించారు, అనంతరం ముని కృష్ణారెడ్డి మాట్లాడుతూ శివ కేశవాలకు ఎంతో విశిష్టత కూడిన కార్తీకమాసం చివరివారం కావడంతో భక్తులకు అన్నదానం చేయటం చాలా ఆనందంగా ఉందని శివ కేశవుల అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండి అందరూ బాగుండాలని తెలిపారు, అన్ని దానాలో కల్లా అన్నదానం మనసుకి ఎంతో తృప్తినిస్తుందని అందుకే ఈ అన్నదానం చేసేందుకు మక్కువ చూపుతారని తెలిపారు, ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ వెంకటప్ప మిత్రుడు ఏబిసిడి స్కూల్ డాన్స్ మాస్టర్ కొరియోగ్రాఫర్ దుర్గాప్రసాద్, నర్మదా, మల్లెంబాకం నందకుమార్, పూదురు నిరంజన్ కుమార్ రెడ్డి, సీనియర్ రిపోర్టర్ రమణ , మహా టీవీ న్యూస్ కార్తీక్ నాయుడు, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,

## వైయస్సార్ బీమా తక్షణ సహాయం అందజేత



**బుచ్చి నాయుడు కండ్రిగ మేజర్ న్యూస్ :** మండలంలోని కంచనపుత్తూరు సచివాలయ పరిధిలో కారణి పంచాయితీలో చెరివి రమణయ్య చనిపోయారు . విషయం తెలుసుకున్న సెక్రటరీ ఇందిరమ్మ, సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ రాంబాబు లు నామిని అయినటువంటి చనిపోయిన వ్యక్తి భార్య అంకమ్మకు తక్షణ సహాయం 10000 రూపాయలు వైస్ ఎంపీపీ భర్త కె రమణయ్య తో కలిసి ఆమె నగదు ను అందజేయడం జరిగింది.

సూర్య
మంగళవారం
12 డిసెంబర్ 2023

# గడప గడపలో అపూర్వ స్వాగతం

- సంక్షేమ జాబితా చేతబట్టి.. ప్రతి ఇంటికీ వెళ్లి..
- శ్రీకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు
- సమస్యలు తెలుసుకున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** జగనన్న ప్రభుత్వం నిరు పేదలకు అందించిన సంక్షేమ పథకాల జాబితాను చేత బట్టి ప్రతి ఇంటికీ వెళ్లిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి గడప గడపలో అపూర్వ స్వాగతం లభించింది. సంక్షేమ పథకాలు పొందిన లబ్దిదారుల నుంచి సంతోషం వ్యక్తం చేయగా స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని పలువురు మహిళలు వినతులు సమర్పించారు. చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ అరిగిలవారి పల్లి గ్రామంలో సోమవారం



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల జాబితాను అందిస్తూ మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా అరిగిలవారిపల్లి గ్రామంలోని శ్రీ కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతి గడపకు వెళ్లిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి మహిళలు పెద్ద ఎత్తున హారతి పట్టి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం సంక్షేమ జాబితా ను చేతికి తీసుకుని మాకు మేలు చేసిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటామని మాట ఇచ్చారు.

**అన్న దమ్ముల.. సందడే సందడి..**

పనపాకం పంచాయతీ అరిగిలవారిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు సందడి చేశారు. గ్రామ దేవత ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులతో మమేకమై సమస్యలు తెలుసుకుంటూ ఆప్యాయతను పంచారు.

---

ఇంటి స్థలాలు ఇవ్వాలంటూ స్పందన కార్యక్రమంలో

## దళిత సంఘ నాయకుల అర్జీ



స్పందన కార్యక్రమంలో అర్జీలను ఉంచడానికి తిరుపతి కలెక్టరేట్ వద్ద భోజనెత్తం గ్రామస్తులు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని భోజనేతమ్మ బీసీ కాలనీలో అనగారిన వర్గాలకు ఇంటి స్థలాలు ఇవ్వాలంటూ దళిత సంఘ నాయకులు సోమవారం తిరుపతి కలెక్టరేట్ కార్యాలయంలో వందన కార్యక్రమం సందర్భంగా అర్జీలను అందించారు ఈ సందర్భంగా నందయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా భోజనేతం గ్రామంలో నివసిస్తున్న బీసీ కులస్తులకు ఇంటి స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నారని వారికి ఇంటి స్థలాలను మంజూరు చేసి న్యాయం చేయాలని స్పందన కార్యక్రమంలో ఆ గ్రామస్తులతో పాటు తాను కూడా పాల్గొని కలెక్టర్కు విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ వారికి త్వరలో తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. స్పందన కార్యక్రమంలో అర్జీలను అందించిన వారిలో గ్రామస్తులు శారద, లలిత, లక్ష్మి, శివ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరించండి

: జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి



**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** స్పందన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి సంబంధిత అధికారులకు తెలిపారు. సోమవారం నగరంలోని స్థానిక ఏ ఆర్ పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి బాధితుల నుంచి పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్ ఎస్.ఇ.బి. అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## జిల్లా విద్యా శిక్షణ సంస్థ డైట్‌లో వ్యక్తిత్వ పోటీలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యా శిక్షణ సంస్థలో తమిళ కవి శ్రీ సుబ్రహ్మణ్యం భారతీయర్ జన్మదినం పురస్కరించుకొని భాషోత్సవాల్లో చివరి రోజు వివిధ భాషల్లో వ్యక్తిత్వ పోటీలు డ్రాయింగ్ పాటలు నాటికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దేవా ప్రసాద్ నాగరాజు నాయక్, అనిత శ్రీనివాస్ రెడ్డి రఫీ ప్రభాకర్ పాల్గొన్నారు.



## అవకాశం ఇవ్వండి..కుప్పంను అభివృద్ధి చేసి చూపుతా..!

- ఎమ్మెల్సీ భరత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** 2024 ఎన్నికల్లో కుప్పం ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అన్ని విధాలుగా కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందకు తీసుకెళ్తానని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. జగనన్నతో జనం భరత్ అన్న తో మనం కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు కమతమూరులో ఎమ్మెల్సీ భరత్ తన సతీమణి దుర్గతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా



ఇంటింటికి వెళ్లి చీరలు అందజేసారు. ఎమ్మెల్సీ భరత్ దంపతులకు కమతమూరు వైఎస్ఆర్సిపి నేతలు ఘన స్వాగతం పలికారు. నిత్యానంద ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు అడుగడుగునా మంగళ హారతులతో వారికి ఘన స్వాగతం పలికారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామిని అమలు చేసిన ఘనత దేశంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని, సీఎం జగన్‌ను ఎంతోమంది ఆదర్శంగా తీసుకున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండి ఆశీర్వధించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## ఆడుదాం ఆంధ్ర పోస్టర్లు ఆవిష్కరణ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** క్రీడాకారులను ప్రోత్సహించేందుకే రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా అధిక మొత్తంలో నిధులను రచించి క్రీడాకారులను ప్రోత్సస్తుందని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని సంబంధించిన పోస్టర్లను జిల్లా క్రీడాధికారి సయ్యద్



సాహెబ్‌తో కలసి సోమవారం శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని వధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అన్ని క్రీడలకు ఇన్ని నిధుల్ని మంజూరు చేయడం నిజంగా అభినందనీయమన్నారు. ఈ క్రీడల ద్వారా ఎంతో మంది క్రీడాకారులు రాష్ట్రానికి దేశానికి అందించనున్నారని తెలిపారు. తిరుపతి క్రీడలకు కేంద్రంగా మారిందని ఒక స్టేడియంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్ శ్రీధర్, కోశాధికారి సాయికుమార్, టైక్వాండ స్టేషన్ కార్యదర్శి పి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## తపన, పట్టుదల ఉంటే విజయం నీ సొంతం

- లక్ష్య సాధనలో వరదయ్యపాలెం
- విజేతలైన పీడీ లను సత్కరించి తమ అభిమానం చాటుకున్న యువత,పూర్వ విద్యార్థులు

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** తిరుపతి,తారక రామ స్టేడియంలో సుమారుగా 550 మంది పాల్గొన్న,మాస్టర్ అథ్లెటిక్స్ లో రాష్ట్ర స్థాయి క్రీడల్లో వరదయ్యపాలెం మండలంకు కీర్తి ప్రతిష్టలను తెచ్చిపెట్టి, తిరుపతి జిల్లాను ఛాంపియన్‌గా నిలిపడంలో భాగస్వాములు ఐన 30ం



విభాగంలో స్వర్ణ పథకం వ్యాయమ దర్శకులు(ఫిజికల్ డైరెక్టర్)జి ముద్దుకృష్ణను, 50ంవిభాగంలో షాట్ పుట్‌లో కాంశ్య పథకం కైవసం చేసుకున్న వ్యాయమదర్శకులు(పీడీ) బందిల కుమార్ జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు, మండల యూత్,ఘనంగా సత్కరించి తమ అభిమానం చాటుకున్నారు. విద్యార్థులు తప్పట్లతో తమ గురుభక్తిని చాటారు. ఈ కార్యక్రమంను ప్రధాన ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు నడుమ, యూత్ అండ్ వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ అబ్దుల్, యూత్ శరత్(ఎస్ఎల్ హాస్పిటల్), సాయి,సీసీఆర్ రాష్ట్ర సభ్యులుమల్లికార్జున్,రమేష్,మహేష్, అంజు,సిఎల్ఎన్ పల్లి సచివాలయం కన్వీనర్ ఉదయ్,జడ్పీ హైస్కూల్ గోవర్ధనపురం ఎక్స్ ఆఫీసియో మెంబెర్ గుత్తి త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్



మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న అగ్నిమాపక అధికారులు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**

అనుకోకుండా అకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ సూత్రాలపై అగ్నిమాపక అధికారులు అవగాహన కల్పించారు. మంగళవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో వారి విజ్ఞప్తి మేరకు జిల్లా అగ్నిమాపక అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ కిరణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ప్రజలకు వాహనదారులకు అగ్ని ప్రమాద నివారణ ఏ విధంగా చేపట్టాలో మార్క్ డ్రిల్ ద్వారా ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు ముత్తంశెట్టి సునీల్ చక్రవర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

ప్రజలు వాహనాన్ని నడిపేటప్పుడు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన తెలియజేశారు. ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఫైర్ అధికారులు కంటికి కట్టినట్టు చూపించారని, అవగాహన కల్పించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐలు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు, కుసుమ, స్వర్ణలత రవాణా శాఖ కార్యాలయ అధికారులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తికి తీవ్ర గాయాలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:**

పుంగనూరు మండలంలోని రాయలపేట రోడ్డులో షెడ్డు పనులు చేస్తూ 11కేవి విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన సోమవారం జరిగింది. పుంగనూరు మేలపట్లకు చెందిన లతీఫ్ (28) షెడ్డు పనులు చేస్తుండగా విద్యుత్ తీగలు తగిలి గాయపడటంతో 108 పైలెట్ గోవర్ధన్, ఈఎంటి నాగభూషణం లు హుటాహుటిన పుంగనూరు ఏరియా ఆసుపత్రికి తరలించగా లతీఫ్ ఆరోగ్యం విషమంగా ఉండటంతో అక్కడ వైద్యులు మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగింది.

# ఆర్థిక సహాయం అందజేత



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డుకు చెందిన నరసింహులు వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున కుప్పం మున్సిపల్ అధ్యక్షులు రాజు కుమార్,స్థానిక కౌన్సిలర్ జాకీర్ ఆధ్వర్యంలో 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. నరసింహులు మృతి చెందిన అత్యంత బాధాకరమని వారి కుటుంబానికి అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని టిడిపి నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు వేలు, మనీ, కానిపాకం వెంకటేష్, నబీ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం చివరి సోమవారం ఆలయాలు కిటకిట



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** కార్తీక మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని డిఆర్ఎన్ కండ్రిగ సమీపంలో అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లేశ్వర స్వామి ఆలయం భక్తులతో నిండిపోయింది. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. సి ఆర్ కండ్రిగ గ్రామంలో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, చవట గుంట గ్రామంలోని ఆవుదేవర నందీశ్వరాలయం, ముఠాలంలోని శివాలయం భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# శివయ్య సేవలో ప్రముఖ వ్యాపారవేత్త సంజీవ్ గోయంక

**- స్వాగతం పలికిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు ప్రముఖ వ్యాపారవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ అధినేత సంజీవ్ గొయంక కుటుంబ సభ్యులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి ప్రత్యేక దర్శనానంతరం వేద పండితుల చేత ఆశీర్వాదం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీకాళహస్తికే ప్రఖ్యాతిగాంచిన కలంకారి కండువాను కప్పి స్వామి వారి ప్రతిమను అందజేశారు. ఈ సందర్భంగా సంజీవ్ గోయింక మాట్లాడుతూ కార్తీక మాసంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, అలాగే ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం ఎమ్మెల్యే చాలా అద్భుతంగా ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే త్వరలోనే రేణిగుంట వద్ద ఒక సాఫ్ట్వేర్ కంపెనీని ఇక్కడికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు.. దాన్ని కూడా మా టీం సభ్యులను పంపి త్వరలోనే శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు ఒక మంచి వార్త తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బియ్యపు పవిత్ర రెడ్డి, బియ్యపు ఆకర్ష్ రెడ్డి, దేవస్థానం ఈవో రామారావు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**- క్లైమ్‌ల విషయంలో అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలి**
**- అసైన్ మెంట్ పట్టాలను వెంటనే పంపిణీ చేసి ఈ కే వై సీ పూర్తి చేయాలి**
**- ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు**



ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కు ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఇంకా పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని,అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి డిస్ప్లే బోర్డులకు సంభందించి పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని,ఎన్నికల ప్రక్రియలో క్లైమ్ లకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలనలు అత్యంత జాగ్రత్తగా చేయాలని,అసైన్ మెంట్ పట్టాలను పంపిణీ చేసి న ప్రాంతాల్లో ఈ కే వై సీ పూర్తి చేయాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు.సోమవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నుండి ఆర్‌డిఓలు, తహశీల్దారులు, ఎంపిడిఒలు, ఈవోపీఆర్డీలు, ఎన్నికలకు సంబంధించిన సిబ్బంది తో వీడియో కాన్ఫరెన్స్ ను జిల్లా స్పోర్ట్స్ అధికారి బాలాజీ ,డి ఎల్ డి ఒ రవికుమార్‌లతో కలసి నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నకు ఇప్పటికే ఆట వస్తువులు క్షేత్ర స్థాయిలో చేరుకున్నాయని వాటికి సంబంధించి రిసిప్టులు లు వెంటనే అప్లోడ్ చేయాలని అన్నారు.ఇంకా పెండింగ్ వున్న ప్రాంతాలలో పూర్తి చేయాలని అదేవిధంగా క్రీడా మైదానాలు పూర్తి చేసుకోవాలని గ్రామ వార్డు,అర్బన్ ప్రాంతాలలో ఇంకా పెండింగ్ వున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి డిస్ప్లే బోర్డుల ఏర్పాటు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా మండలాలలో ఇంకా పూర్తి చేయని మండలాల అధికారులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ఎన్నికల ప్రక్రియలో మార్పులు చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు వ్యవహరించడం చేయాలని లేని పక్షంలో చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు.ప్రధానంగా ఫారం 7 విషయంలో అత్యంత జాగ్రత్తగా పరిశీలించాలన్నారు.ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు,వెళ్లిన వారి క్లైమ్ ల విషయంలో నిబంధనల ప్రకారం పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.అసైన్ మెంట్ పట్టాలను పంపిణీ చేసి ఈ కే వై సీ కార్యక్రమం వెంటనే పూర్తి చేయాలని అన్నారు.మంగలవారం సాయంత్రం లోపున పూర్తి చేయాలని అన్నారు. ఫ్రీ హోల్డ్ రైట్ విషయంలో వి అర్ ఒ లు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

# శాస్త్రోక్తంగా రుద్రయాగం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో 11 రోజుల పాటు జరిగిన శ్రీకపిలేశ్వరస్వామివారి హోమం (రుద్రయాగం) సోమవారం శాస్త్రోక్తంగా ముగిసింది. ఆలయంలో హోమ మహోత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే.ఇందులో భాగంగా ఉదయం రుద్రయాగం సమాప్తి, మహాపూర్ణాహుతి, మహాశాంతి అభిషేకం, కలశ ఉద్వాసన, శ్రీకపిలేశ్వరస్వామి మూలవర్లకు కలశాభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6 నుండి 7.30 గంటల వరకు శివపార్వతుల కల్యాణోత్సవం జరుగనుంది. తరువాత రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు శ్రీచండికేశ్వరస్వామివారి కలశ స్థాపన, కలశ ఆరాధన, హోమం నిర్వహించనున్నారు. డిసెంబరు 12న శ్రీ చండికేశ్వరస్వామివారి హోమం జరుగనుంది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈఓ ఎవి.ధర్మారెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యారంగ పరిరక్షణకై పోరాడుదాం : ఎస్ఎఫ్ఐ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**
ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై విద్యార్థులుగా మనమే నడుంకట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో సోమవారం ఎస్ఎఫ్ఐ శ్రీకాళహస్తి డివిజన్ మహాసభ జరిగింది. ఈ మహాసభనుద్దేశించి రవి మాట్లాడుతూ నూతన విద్యా విధానం వల్ల అనేకమంది బడుగు, బలహీన వర్గాలు విద్యార్థులకు చదువు దూరం అవుతుందని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు సంక్షోభంలో కొట్టుమిట్టడుతున్నాయనీ, నాడు–నేడు అంటూ ప్రభుత్వం ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం తప్పా పట్టించుకున్న పాపన పోలేదని మండిపడ్డారు. హాస్టళ్లలో కనీసం తినడానికి నాణ్యమైన ఆహారం అందించడం లేదనీ, అరకొర వసతులతో విద్యార్థులు అవస్థలుపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలో ప్రభుత్వ విద్యా సంస్థలలో అనేక సమస్యలు ఉన్నాయనీ, బస్సు సౌకర్యం లేక చిన్నారులు 3 కి. మీ నడుచుకొని వెళ్లే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. దేవస్థానం బస్సులను విద్యార్థులకు సేవలు అందించే అవకాశం ఉన్నా అధికారులు ఆ దిశగా ఆలోచన చేయడం లేదని మండిపడ్డారు. భగత్ సింగ్ స్ఫూర్తితో మహాసభల వేదికగా ప్రభుత్వ విద్య, విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ ఉద్యమాలకు నాంది పలుకుతున్నట్లు చెప్పారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, వ్యవసాయ సంఘం నాయకులు గురువయ్య, గంధం మణి, హరీష్, మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరించండి

**- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందనలో ఇంఛార్జి జిల్లా కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఇంఛార్జి డి ఆర్ ఓ శివయ్య, ట్రైనీ డిప్యూటీకలెక్టర్ లక్ష్మి ప్రసన్న జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలుగైకొని పరిష్కరించాల్సిందిగా జిల్లా అధికారులను ఇంఛార్జికలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బండక్రింద పల్లి ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాన్ని తనిఖీ చేసిన డీఈవో



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** బండక్రింద పల్లి ప్రాథమిక పాఠశాల తరగతి గదుల నిర్మాణ పనులను జిల్లా విద్యాశాఖ అధికారి సి.విజయేంద్ర రావు పరిశీలించారు. నేషనల్ హైవే రోడ్డు పనులలో పాఠశాల భవనం పూర్తిగా పోయిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదుల నిర్మాణం నాణ్యతగా, వేగంగా పూర్తి చేయాలని కోరారు. పాఠశాల నిర్మాణంను పూర్తి చేసి వెంటనే తరగతి గదులను పాఠశాలకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఇందిరా, ప్రధానోపాధ్యాయులు కె.రాములమ్మ, సీఆర్పీ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సమస్యలు పరిష్కారానికి కృషి

**- శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 15 వవార్డు ఓటేరు కాలువ, గాంధీ వీధి, కోనేరు, నాగలగుంట, పాత బస్టాండ్, నగర్చిపాలెంలో శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డికి ఆ ప్రాంత ప్రజలు బ్రహ్మరథం పలికారు. ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. తమ వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యేకి వార్డు ఇంచార్జ్ నాగరాజు, అస్లామ్, సాగిరభి ,షర్మిల ఠాగూర్, గిరి రెడ్డి, జగదీష్, చంద్ర, పెంచులమ్మ, ఇస్మాయిల్, గిరిజా, కలాం, పర్వీన్ , నగామల్లి తదితరులు క్రేన్ ద్వారా భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రావు పవర్, లోకేష్ యాదవ్,పగడాల రాజు, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ ఆధ్వర్యంలో అన్నదానం

**ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ డైరెక్టర్ నైనారు**



**తిరుపతి మేజర్ న్యూస్**

సోమవారం కార్తీక మాసం ను పురస్కరించుకొని తిరుపతి జిల్లా సత్యవేడు డివిజన్ పరిధిలో లోని అటవీ శాఖ విభాగం ఆధ్వర్యంలో కార్తిక వన భోజనం మహెూత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ నైనారు శ్రీనివాసులు పాల్గొన్నారు. అటవీ శాఖ కార్యాలయ సమీపంలో వెలసిన శ్రీ విశాలాక్షి సమేత విశ్వ నాథ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు స్థానికులు పాల్గొన్నారు. అనంతరం కార్తిక సోమవారం నాలుగో వారం సందర్భంగా కార్తీక వనభోజనాలు కి పాల్గొనడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్లాంట్ మేనేజర్ జానకి, రమేష్ సోము, డిప్యూటీషియన్ ప్లాంట్ మేనేజర్ శ్రీధర్ గౌడ్ ఫారెస్ట్ సిబ్బంది వీర మణికంఠ పాల్గొన్నారు.

# రూ. 27 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు



**కుప్పం, మేజర్ న్యూస్:**

మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట 14, 15 వార్డుల్లో 27 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కొత్తపేటలో ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, వైస్ చైర్మన్ మునుస్వామి పర్యటించారు. ఈ సందర్భంగా కొత్తపేటలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు సంక్షేమ పథకాల ద్వారా ఏ మేరకు లబ్ధి చేకూరిందని వివరించారు.

## మండలంలో పలు గ్రామాలలో పర్యటించిన తెదేపా నాయుకులు

**బుచ్చి నాయుడు కండ్రిగ, మేజర్ న్యూస్:**



మండలం లోని గోవిందప్ప నాయుడు కండ్రిగ,ఆర్ అనంతపురం,చిన్నాయగుంట పంచాయితీ పరిధి లోని పంట పొలాలలో వరద నీరు ఉధృతంగా దెబ్బతిన్న పంట పొలాలను పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్,సత్య వేడు మాజీ శాసనసభ్యులు హేమలత పరిశీలించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లో 1500 ఎకరాల వరి పంట, 400 ఎకరాల వరకు మిరప పంట,50 ఎకరాల ఆరుతడి పంటలు, 200 ఎకరాల నారుమడులు,తీవ్రంగా దెబ్బతిని ఇసుక మేటలు వేసి కోతకు గురైన పొలాల్లో నీళ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండటం వలన రైతులు పంటలు పనికిరాకుండా పోయి ఇబ్బంది పడుతున్నారు అని కనుక ప్రభుత్వం వారు వారికి వెంటనే పూర్తి నష్టపరిహారం చెల్లించి మరల పంటలు పెట్టుకునేందుకు సహకరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్యదర్శి మునుస్వామి యాదవ్, పార్లమెంటు రైతు అధ్యక్షులు గోపీనాథ్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యం సుధాకర్ నాయుడు, క్లస్టర్ కన్నయ్య నాయుడు, మాజీ జెడ్పిటిసి వీర రాఘవులు రైతు నాయకులు గోవింద్ చౌదరి, శ్రీనివాసులు, మణి, మురళి, నరేంద్ర యాదవ్ గోవిందప్ప నాయుడు కండ్రిగ సర్పంచ్ మునీశ్వరి, చిన్నయిగుంట సర్పంచ్ ప్రకాష్ నాయుడు రైతులు పాల్గొన్నారు.

# 2024లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెబుతాం

## - ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర జిల్లా నేతలు ధ్వజం

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:**

2024 ఎన్నికల్లో వైయస్సార్సీపి టిడిపి పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులు సిరా రమేష్ తిరుపతి జిల్లా అధ్యక్షులు నీరు గట్టు నగేష్ చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు ఐరాల లోకేష్ రెడ్డి విద్యార్థి విభాగం సి వై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కందనూరు జగదీష్, వెంకటాచలపతి ధ్వజమెత్తారు. తిరుపతిలోని ఓ ప్రైవేట్ హెూటల్లో సోమవారం ఆ పార్టీ తిరుపతి జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ఢిల్లీ పంజాబ్ రాష్ట్రాల్లో మాదిరిగానే ఏపీలో కూడా ఆమ్ ఆద్మీ పార్టీ రాబోయే కాలంలో బలోపేతం కానుంది అన్నారు. 2024 ఎన్నికల్లో వైసిపి టిడిపి పార్టీలకు బుద్ధి చెప్పి ప్రత్యామ్నాయ పార్టీగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. నీరు గట్టు నగేష్ కందనూరు జగదీష్ ఐరాల లోకేష్ రెడ్డి సారధ్యంలో తిరుపతి జిల్లాలో పార్టీ చాలా స్పష్టంగా ఉందన్నారు. ఇప్పటికే లక్ష మంది వాలంటీర్లు పార్టీ బలోపేతానికి సైనికుల పనిచేస్తున్నారని చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కేజ్రీవాల్ సారధ్యంలో ఏపీనీ అప్పులు లేని ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుతామని చెప్పారు. నీరు గట్టు నగేష్ మాట్లాడుతూ ఏపీలో ఆమ్ ఆద్మీ పార్టీ అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. టిడిపి వైసిపి పార్టీలతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని ఆమ్ ఆద్మీ పార్టీ వైపు రాష్ట్ర ప్రజలు ప్రధానంగా జిల్లా ప్రజలు చూస్తున్నారని తెలిపారు. అన్ని పార్టీల నుంచి ఆమ్ ఆద్మీ పార్టీలోకి వలసలు వస్తున్నారని తెలియజేశారు. వెంకటాచలపతి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో 175 స్థానాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులను నిలపనున్నట్లు చెప్పారు. కందనూరు జగదీష్ మాట్లాడుతూ ఏపీలో రాష్ట్ర రాజకీయాలు పూర్తిగా కలుషితం అయ్యాయని చెప్పారు. అంతేకాకుండా కుల మతాలకు ప్రాంతాల వారీగా ఆయా పార్టీలు భ్రష్టు పెట్టిపోయాయని ధ్వజమెత్తారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి విభాగాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ వైపు చూపెట్టి పార్టీని క్రింది స్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో బలోపేతం చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర జిల్లా నగర నియోజకవర్గ నేతలు వాలంటీర్లు సోషల్ మీడియా ప్రతినిధులు సుభాష్ వంశీ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకం ఆలయంలో వైభవంగా కార్తీక పూజలు

**ఐరాల, మేజర్‌న్యూస్:**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి అనుబంధ అలయమైన మరగదాంబిక సమేత శ్రీ మణికంటేశ్వర ఆలయఆవరణలో ఉన్న నెల్లి వృక్షానికి,పలువురు మహిళ భక్తులు కార్తీక నాల్గోవ చివరి సోమవారం పర్వదినాన్ని పురష్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు మహిళ భక్తులు తుపాన్‌ను కూడా లెక్క చేయకుండా భక్తి శ్రద్ధలతో మణికంటేశ్వర ఆలయంలో ఉన్న నెల్లి వృక్షానికి ప్రత్యేక పూజలు చేసి న అనంతరం నెల్లి వృక్షం క్రింద బియ్యం తో తయారు చేసిన పిండి తలిగులు వేసి 365 రోజులు పాటు వెలిగించే ఒత్తులును కలిపి ఒకే ఒత్తిగా తయారు చేసి మంచి నూనెదీపాలతో పాటు నెయ్యి దీపాలు వెలుగించి పూజలు నిర్వహించి మొక్కులు బడులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు పంచి పెట్టారు. నాల్గోవ కార్తీక సోమవారం కాబట్టి ఉదయం నుంచే పలు వురు మహిళ భక్తులు మణికంటేశ్వర ఆలయంలో కిక్కిరించినారు. ప్రతి ఏడాది కార్తీక మాసంలో నాల్గు సోమవారాలు మహిళ భక్తులు కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి అనుబంధ ఆలయ మైన మరగదాంబిక సమేత శ్రీ మణికంటేశ్వర ఆలయ ఆవరణలో ఉన్ననెల్లి వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు బడులు తీర్చు కోవడం అనువాయితిగా మారింది. అందులో భాగంగా నే సోమవారం ఉదయం నుంచే కార్తీక పూజలు ప్రారంభిచారు. కార్తైక దీపం,నెల్లి వృక్షానికి ప్రత్యేక



పూజలు నిర్వహించన అనంతరం పలువురు మహిళ భక్తులు మణికంటేశ్వర స్వామి వారిని దర్శంచుకున్నారు. మణికంటేశ్వర ఆలయఆవరణంలో ఉన్న నెల్లి వృక్షం ముందు భాగంలో కార్తీక దీపాలు వెలిగించే భక్తులు అధిక సంఖ్యలో వివిధ ప్రాంతాలనుంచి మహిళ భక్తులు తరలి రావడం చేత మరికొందరు మహిళ భక్తులు దుర్గమ్మ ఆలయం, శివాలయం ముందు భాగంలో బిల్వ వృక్షము ముందు భాగంలో సైతం కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రతి పేద వాడి ఇంటి ముంగిట ప్రభుత్వ వైద్య సేవలు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ రష్మిత

**గుడిపాల, మేజర్ న్యూస్:**

గుడిపాల మండల కేంద్రంలో 197 రామాపురం గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ రష్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ రష్మిత తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 67మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత ,సరస్వతి, దివ్య, భాను ప్రకాష్,శశి 1 అశ్వని, అనురాధ, చిరంజీవి, 104 ప్రవీణ్ సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ బోర్డులు ఏర్పాటు చేయాలి

### :కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్(సీసీఆర్)

**- నాయుడుపేటలో ఇంటి స్థలాలు చిపించారు, పట్టాలు కూడా ఇవ్వండి**

**ప్రజాప్రయోజనార్థం వినతిపత్రం సమర్పించిన సీసీఆర్**



**తిరుపతి, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమం ద్వారా తిరుపతి కలెక్టర్ కార్యాలయంలో సీసీఆర్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో ఏసీబీ బోర్డులు ఏర్పాటు చేయాలని,ఏసీబీ కి పట్టుబడిన ప్రభుత్వ ఉద్యోగిని టెర్మినేట్ చేయాలని,పింఛను వగైరాలు నిలుపుదల చేయాలని కోరారు.దీనితో పాటుగా నాయుడుపేట నగర పంచాయతీలో జగనన్న లేఅవుట్‌లో ఇంటి స్థలం కేటాయించారు, గానీ ఇంతవరకు ఇంటి పట్టాలు ఇవ్వలేదని,దీని కారణంగా ఇంటి నిర్మాణం చేపట్టలేక పోతున్నారని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వీరి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజా ప్రయోజనార్ధం వినతిపత్రం సమర్పించారు. జువ్వల పాలెంలో విద్యుత్ సమస్యలు ఉన్నాయని, ప్రభుత్వం నియమనిబంధనల ప్రకారం సబ్ స్టేషన్ ఉన్న గ్రామాల్లో 24 గంటలు విద్యుత్ సరఫరా కొనసాగించాలని,ఈ నిబంధనలు అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతర్జాతీయ అవినీతి నిరోధక వారోత్సవాలు పురస్కరించుకొని తలపెట్టిన ఈ కార్యక్రమంలో సీసీఆర్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి తులసీదాస్,సీసీఆర్ తిరుపతి జిల్లా ఇంచార్జి లోకేష్,న్యాయ సలహాదారు దినేష్,పెళ్లకూరు మండల కన్వీనర్ పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీక వనభోజనం వేడుకలు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:**



మండలంలోని పంచాయతీ పరిధిలోని గంగమ్మ గారి పల్లి గ్రామంలో కార్తీక వనభోజ కార్యక్రమాన్ని గ్రామస్తులు సోమవారం ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అందరూ కలిసి గ్రామ సమీపంలోని ఓ సిరి చెట్టు వద్దదేవ తామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మాసంలో ఎంతో పవిత్రమైనదిగా పూజించే ఉసిరి చెట్టు కింద ఒక్క పూటైన భోజనం చేయాలన్నది హైందవ సంప్రదాయం అనిఅర్చకులు ప్రజలకుకార్తీకమాసవైభవంపైవివరించారు.కార్తీకమాసంలో శ్రీ మహావిష్ణువు, లక్ష్మీ దేవి ఇద్దరూ ఉసిరి చెట్టువద్ద కొలువై ఉంటారన్నది విష్ణుపురాణ కథనం.ఉసిరిని భూమాతగాను కొలుస్తారు. దేవదానవ సంగ్రామంలో కొన్ని అమృత బిందువులు పొరపాటున భూమ్మీద పడటంతో పుట్టిందే ఉసిరి అన్నది ఓ కథనం ఉంది. ఉసిరి సకల మానవాళిని రక్షిస్తుందనీ విశ్వసిస్తారు. వృద్దాప్యాన్ని దరిచేరనివ్వని ఔషద మొక్కలలో ఉసిరికి ఉసిరే సాటి అని చెపుతుంది ఆయుర్వేదం. అందుకే ప్రతి వ్యక్తీ తన జీవితకాలంలో ఐదు ఉసిరి చెట్లు నాటాలని మన సాంప్రదాయంలో ఉందని వివరించారు. కార్తీక మాసం లో వనభోజనాల్లో ఉసిరి చెట్టు కింద సాలగ్రామాన్ని ఉంచి గంధం, అక్షతలు, పుష్పాలతో పూజించాలి. అనంతరం పండితులను పిలిచి వనభోజన కార్యక్రమాలను నిర్వహించే వారికి పాపాల నుంచి విముక్తి కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ కార్తీక వనభోజనం నాడు అక్కడే పిండి పదార్థాలు వంటలను వండి సాత్విక ఆహారాన్ని తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగమ్మ గారి పల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్య ధ్యేయం : ఎంపీపీ ప్రసాద్ రెడ్డి

### - ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ జగనే ఎందుకు కావాలి : మండల కన్వీనర్ సాయి

**గుడిపాల, మేజర్‌న్యూస్:**



గుడిపాల మండల కేంద్రంలో పేయినపల్లి గ్రామ పంచాయితీ ప్రతి గడపగడపకు వెళ్లి ఆంధ్రప్రదేశ్ మళ్లీ జగన్ రావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మళ్లీ జగన్ సీఎం ఎందుకు కావాలి అంటే ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదుగుదలకే కృషి చేస్తున్న ముఖ్య నాయకుడు అందుకే మళ్ళీ జగన్ సీఎం కావాలన్నదే ప్రజల ఆకాంక్ష తెలిపారు. ప్రతి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి పొందిన లబ్ధిదారులకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని లబ్ధి పొందిన ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదుగుదలకు కారణం అందుకే ఆంధ్రప్రదేశ్ కి మళ్ళీ జగనే సీఎం కావాలని ప్రజల కోరుకుంటున్నారని ఆయన తెలిపారు .2024 సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ పథకాల అజెండా ద్వారా ప్రజల్లోకి వెళ్లి తమ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులను గుర్తు చేయాలన్నారు. పాదయాత్రలో చెప్పిన ఎన్నికల మేనిఫెస్టో తూచా తప్పకుండా అమలు చేశారు. అందువల్లే ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే సీఎం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సాయి మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆర్థికంగా ఎదుగుదలియే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆశయం ద్వారా ప్రతి పేదవాడు ముఖంలో చిరునవ్వుతో మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కు జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలని ప్రజలు కోరిక అని ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సాయి తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాల వ్యవస్థను ప్రారంభించి ,ప్రజల సమస్యలను అడిగి అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడంలో కుల,మత ,పార్టీలను లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే విధంగ రాష్ట్ర అభివృద్ధికి దిశా ,నిర్దేశాలు కలిగిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అందుకే ప్రజలు ,మన ఆంధ్రప్రదేశ్ కు మళ్ళీ జగన్ నాయకత్వం కావాలని తెలిపారు. ప్రతి పేదవాడు ముఖంలో చిరునవ్వు చూడడమే సీఎం ముఖ్య ఆశయమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ రమ్య, ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ సాయి, యేసయ్య, గణపతి, ఎంపీటీసీ యోహాన్, మురుగయ్య, దేవప్రసాద్ ,సినీ సినీ, గృహ సారధులు, సచివాలయాల సిబ్బంది, వాలంటరీలు, వైసిపి నాయకుల, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టీడీపీ, బీజేపీ కార్యకర్తలు మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరిక



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:**

రొంపిచెర్ల మండలంలోని బండ క్రింద పల్లె గ్రామపంచాయతీలో పలువురు టీడీపీ, బీజేపీ పార్టీ కార్యకర్తలు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సీపీలోకి సోమవారం చేరారు. వైఎస్సార్సీపీలోకి చేరిన వారిలో మాజీ ఉప సర్పంచ్ రెడ్డెప్ప, లోకనాథ, ప్రసాద్, శ్రీనివాస్, శశి కుమార్, కార్తీక్, సంతోష్, పవన్ కుమార్, వంశీ, నరేష్, శ్రావణ్, వేణు, వెంకటరమణ, రవి, దేవేంద్ర, శ్రీను, రమణ, అరుణకుమారి, వెంకటలక్ష్మీ, కళావతి, సంధ్య, సౌజన్య, బాబు, వీరితో పాటు మరో 30 మంది కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎస్సీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఇంత వరకు ఎప్పుడు జరగని అభివృద్ధి గ్రామాల్లో నేడు మంత్రి సహకారంతో జరిగిందన్నారు. అభివృద్ధి చూసి వైఎస్సార్సీపీలోకి చేరుతున్నామని తెలిపారు. టీడీపీ లో ఎస్సీలకు తగిన గుర్తింపు లేదన్నారు. అందుకే వైయస్సార్సీపీ లోకి చేరుతున్నామని తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి గెలుపు కోసం ప్రత్యేక కృషి చేస్తామని అన్నారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ నాయకులు అందరితో కలిసి పని చేయాలన్నారు. కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, సింగిల్ విండో చైర్మన్ హరినాథ రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీ కమలాకర్ రెడ్డి, సర్పంచ్ అన్వర్ బాష, వైఎస్సార్సీపీ నాయకులు చెంచురెడ్డి, మదనమోహన్ రెడ్డి, హరిక్రిష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో 60 మద్యం పట్టివేత

### - అక్రమ మద్యం కేసులో ఆర్టీసీ ఉద్యోగులు రిమాండ్

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:**

కమిషన్ కోసం ఆశపడి ఇతర రాష్ట్రాల నుండి మద్యం తీసుకొచ్చి అక్రమంగా విక్రయిస్తూన్న కేసులో ఇద్దరు ఆర్టీసీ ఉద్యోగులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ సీఐ నాగరాజు రెడ్డి తెలిపారు. సిఐ నాగరాజు రెడ్డి అందించిన వివరాలు...పుదుచ్చేరి నుంచి తిరుపతికి అలిపిరి డిపోకి చెందిన ప్రజా రవాణా బస్సులో డ్రైవర్ వైబీసీ రెడ్డి 60 మద్యం బాటిల్లను అక్రమంగా తీసుకుని వస్తుండగా ఆదివారం ఏపీఎస్ఆర్టీసీ ఉపపర్యవేక్షణ అధికారి ఎం.రమణ సిబ్బంది గుర్తించి సదరు డ్రైవర్, మద్యం పార్టీలను ఎస్ఈబి స్టేషన్లో అప్పగించారన్నారు. విచారణలో భాగంగా డ్రైవర్ వైబీసీ రెడ్డి అలిపిరి డిపో ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ మర్రిచెట్టు వాసు తనకు పుదుచ్చేరి నుండి మద్యం బాటిల్లను తెచ్చి ఇవ్వాలని, అందుకుగాను ఒక్కో బాటిల్ కు 100 కమిషన్ ఇస్తానని చెప్పాడు. దీంతో వైబిసి రెడ్డి పుదుచ్చేరి నుండి 60 మద్యం బాటిల్లు తీసుకొని రావడం జరిగిందన్నారు. మర్రిచెట్టు వాసును, డ్రైవర్ వైబిసి రెడ్డిని రిమాండ్ కు తరలించామన్నారు. ఎవరైనా పక్క రాష్ట్రాల నుండి ఆంధ్రప్రదేశ్ కు మద్యం అక్రమంగా తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమ మద్యంపై సమాచారం ఇవ్వదలచిన వారు 944902542 నంబరుకు ఫోన్ చేయాలని సిఐ నాగరాజు రెడ్డి కోరారు. ఈ దాడులలో ఎస్ఐ సుబ్రమణ్యం, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ రాజు, మనోహర్, కానిస్టేబుల్స్ చిరంజీవి, వినోద్ కుమార్, వీరాస్వామి పాల్గొన్నారు.

## చదువు పై విద్యార్థులు నిర్లక్ష్యం చుపరాదు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:**



చదువుపై విద్యార్థులు నిర్లక్ష్యం చూపరాదని జెడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మోటుమల్లెల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉచిత విద్య ను అందజేస్తున్నదన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు పాఠ్య, నోటు పుస్తకాలను, యూనిఫాం దుస్తులను పంపిణీ చేస్తుందన్నారు. అలాగే విద్యార్థుల తల్లులకు అమ్మఒడిని కూడా అందజేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఇందిరా, ఉపాధ్యాయుడు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల సంక్షేమమే ధ్యేయం

**- ఏపీ అధ్యక్షుడు రవి శంకర్ గౌడ్**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** గౌడ కులస్తుల సంక్షేమ ధ్యేయంగా గౌడ సంఘం నాయకులు ప్రతి ఒక్కరు కష్టపడాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్ గౌడ్ అన్నారు. చంద్రగిరి మండలం ముక్కోటి సమీపంలోని పిఎల్‌ఆర్ క్యాండీలో గౌడ సంఘం కార్తీక వనభోజన కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రవిశంకర్ గౌడ్ మాట్లాడుతూ గౌడ కులాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, గౌడ కులాల కోసం ప్రతి జిల్లాలో కమ్యూనిటీ భవనానికి స్థలం కేటాయించి, భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. గౌడ కులస్తుల విద్య, వైద్యం తదితర అంశాలలో సంఘం నాయకులు ముందుండి ఆదరించాలని కోరారు. కులస్తులకు ఎలాంటి అవసరాలు వచ్చినా సంఘం నాయకులు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, సంఘ నాయకులకు, గౌడ సంఘం పెద్దలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా గౌడ్ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం నిర్వహించి పలువురిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెంట్రల్ అధ్యక్షులు మార్గాన్ని శ్రీనివాస్ గౌడ్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు దిండుపాటి కుమారస్వామి గౌడ్, కార్యదర్శి సూరగని మునీశ్వర గౌడ్ పేరూరు, నగిరి నియోజకవర్గ అధ్యక్షులు కేజీ శాంతి కుమారి అనంతపురం గే వా అధ్యక్షులు నాగభూషణం గౌడ్ నారుగోని వెంకటయ్య గౌడ్, పలువురు గౌడ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**డిసెంబరు 17 నుండి 2024 జనవరి 14వ తేదీ వరకు**

## తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయ్యర్ స్వామి మఠంలో తిరుప్పావై పారాయణం

**తిరుమల, మేజర్‌న్యూస్:**
తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం సందర్భంగా డిసెంబరు 17 నుండి 2024 జనవరి 14వ తేదీ వరకు శ్రీశ్రీశ్రీ పెద్ద జీయ్యర్ స్వామి మఠంలో తిరుప్పావై పారాయణం చేయనున్నారు. తిరుమల శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న శ్రీశ్రీశ్రీ పెరియకోయిల్ కేల్వి అప్పన్ శ్రీ శఠగోప రామానుజ పెద్దజీయర్‌స్వామి మఠంలో నెల రోజుల పాటు ఉదయం 7 నుండి 8 గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేస్తారు. ఈ పారాయణ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన భగవద్ రామానుజాచార్యుల కాలంలో తిరుమలలో పెద్దజీయర్ మఠం ఏర్పాటైంది. శ్రీవారి ఆలయంలో వైఖానస ఆగమం ప్రకారం శ్రీ రామానుజాచార్యులు ప్రవేశపెట్టిన కైంకర్యాలు, క్రతువులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. శ్రీ రామానుజాచార్యుల పరంపరలో వస్తున్న జీయర్‌స్వాములు తిరుమల శ్రీవారి ఆలయ కైంకర్యాలు, సేవలు, ఉత్సవాలను పర్యవేక్షిస్తున్నారు.

## వీధి దీపాలకు మరుమత్తులు

**కుప్పం, మేజర్ న్యూస్:**
కుప్పం మునిసిపాలిటీ 9వ వార్డులో ఉన్న కొన్ని వీధి దీపాలు మరుమత్తుల కు గురై వేలగక పోవడం తో స్థానికులు వైస్ చైర్మన్ హాఫీజ్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన హాఫీజ్ సోమవారం మునిసిపల్ సిబ్బంది ద్వారా వీధి దీపాలును రెడీ చేయించడం జరిగింది.



# క్షత్రియ భవన నిర్మాణానికి కృషి

**- క్షత్రియ సేవా సంఘం ప్రతినిధులు**

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్:**
తిరుమల శ్రీవారి దర్శనార్థం ఇతర ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే క్షత్రియ కుల బాంధవ్యాలకు సౌకర్యార్థం శ్రీవారి పాదాల చెంత తిరుపతి నగర పరిధిలో క్షత్రియ భవన నిర్మాణానికి కృషి చేయనున్నట్లు రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు శివరామరాజు, అధ్యక్షులు బలరామరాజు, క్షత్రియ సోదరులు సత్యనారాయణ రాజు, సుదర్శన రాజు, కేవల్ వర్మ తెలిపారు. సోమవారం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో క్షత్రియ సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ త్వరలో తిరుపతి నగరంలో అన్ని



వసతులతో కూడిన క్షత్రియ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. వచ్చే మూడు నెలల్లో శాస్త్రోక్తంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి రాష్ట్రంలోని క్షత్రియ సంఘం నాయకులను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిల్డింగ్ నిర్మాణాన్ని పవర్ ప్రెసెంటేషన్ ద్వారా ప్రభాకర్ రాజు వివరించారు. తిరుపతిలో క్షత్రియ భవన నిర్మాణానికి బిల్డింగ్ కమిటీ ఏర్పాటు చేసామని తెలిపారు. కార్యదర్శి నారాయణ బాబు రాజు, డాక్టర్లు రవిరాజు, శ్రీధర్ రాజు, బాలరాజు, వీరేంద్ర వర్మ, మోహన్ రాజు, శ్రీధర్ వర్మ తదితరులు ప్రసంగిస్తూ ఐక్యమత్యంతో భవన నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోషల్ టెక్ రీసెర్చ్ ఫౌండేషన్ రీజనల్ కోఆర్డినేటర్ సుకుమార్ రాజు మాట్లాడుతూ ఎస్.టి.ఆర్.ఎఫ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. తదుపరి ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు, డాక్టర్ బాలరాజులను సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు.

## అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం : జన సైనికులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పి ఎ సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్ట్ ను తీవ్రంగా ఖండించిన పగడాల రమణ విశాఖపట్నంలో టైక్వాన్ జంక్షన్ మూసి వేయడం వలన ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే తెరిపించిన ఉద్దేశంతో శాంతియుత నిరసన కార్యక్రమానికి బయలుదేరుతున్న పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను సోమవారం అక్రమంగా అరెస్టు చేశారు. దాన్ని పుంగనూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. కచ్చితంగా ఇది ప్రజాస్వామ్య దేశం ప్రజల కోసం శాంతియుతంగా నిరసనలు తెలియజేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది అందులో భాగంగా ప్రజల కోసం పడుతున్న బాధను అర్థం చేసుకున్న జనసేన పార్టీ పిఎసి చైర్మన్ నాద్దెండ్ల మనోహర్ శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే అక్కడికి వెళ్ళనీయకుండా అక్రమ అరెస్ట్ చేశారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. అదే విధంగా ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పుంగనూరు పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్,రూరల్ అధ్యక్షులు విరూపాక్షి, చౌడేపల్లి అధ్యక్షులు పురుషోత్తం, రొంపిచర్ల అధ్యక్షులు శేఖర్ రాయల్, పులిచరల్ల అధ్యక్షులు దీపా మోహన్, అదే విధంగా సీనియర్ నాయకులు అయినటువంటి మురళి రాయల్, బాలాజీ నాయక్ నాయుడు, హరి నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## డైట్ లో అలరించిన కళా ఉత్సవ్ పోటీలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు విద్యార్థిని విద్యార్థుల ప్రదర్శనలతో ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా డైట్ సీనియర్ అధ్యాపకులు ప్రభాకర్ జ్యోతి ప్రజ్వలనతో పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాఉత్సవ్ నిర్వాహక డైట్ అధ్యాపకులు నిర్మల, సునీత లు పోటీలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సృజనాత్మకతను, నైపుణ్యాల ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించడానికి ప్రతి ఏటా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి లో ప్రభుత్వం "కళా ఉత్సవ్" పోటీలు నిర్వహిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంత నేపథ్యం కలిగిన విద్యార్థులు జానపద,సంగీత,నాటక, ఏకపాత్రాభినయం పోటీల్లో చక్కటి ప్రదర్శనలు ప్రదర్శించడం పట్ల విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి 8 అంశాల్లో విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు శ్రీనివాసులు రెడ్డి, దేవప్రసాద్, మహమ్మద్ రఫీ, నాగరాజు నాయక్, అనిత, మోడల్ స్కూల్ మాజీ హెచ్ఎం గాజుల నాగేశ్వరరావు వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు, చాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు. విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రధానం చేశారు.



## చిరు ధాన్యాల ప్రాముఖ్యతపై అవ గాహన సదస్సు మరియు పంటల పరిశీలన

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:**
చిత్తూరు జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు , డా.వై .రెడ్డి రాము, డా.సి.నాగమణి, చిరుధాన్య పంటలైనటువంటి రాగులు, సాములు గురించి,వాటి సాగు మెళుకువల గురించి గుడిపల్లి మండలంలో క్షేత్ర స్థాయిలో రైతులకు సోమవారం నాడు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో డా.వై. రెడ్డి రాము మాట్లాడుతూ రాగులలో అధిక దిగుబడినిచ్చు రకాలైనటు వంటి వకుళ, తిరుమల,వేగవతి, ఇంద్రావతి వంటి వంగడాలను నారుమడి పోసి విత్తనానికి 1 గ్రాము కార్బన్ డిజమ్ తో విత్తనశుద్ధి చేసుకొని ఎకరానికి రెండున్నర కేజీల విత్తనం వేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో డా.సి నాగమణి, శాస్త్రవేత్త (సస్యారక్షణ ) మాట్లాడుతూ చలి వాతావరణంలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది కాబట్టి అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లజోలు 0.6 (గ్రాములు ఎ లీటరు నీటికి కలుపుకొని పిచికారీ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా గుడుపల్లి మండల వ్యవసాయ అధికారి నాగరాజు మాట్లాడతూ రాబోయే కాలంలో డ్రోన్ ల ఆవశ్యకతను చిరు ధాన్యాల విలువ జోడింపు, పంటకోత అనంతరం చేపట్ట వలసిన చర్యలను రైతుల కి సుచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధిక దిగుబడులనిచ్చు రాగి వంగడా లైనటువంటి పి.పి.అర్-1096, మరియు వకుళ, తిరుమల విత్తనాన్ని చిరు సంచుల రంపంలో రైతులకు అంద జేశారు .ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అర్ బి కే సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం,
రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా
దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి
ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత
హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత
సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు,
ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# నాదెండ్ల మనోహర్ అరెస్టు అప్రజాస్వామికం

- జనసేన ఇంచార్జి వినుత కోటా




**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :**
విశాఖలో టైకూన్ జంక్షన్ మూసివేతను నిరసిస్తూ శాంతియుతంగా నిరసన తెలపడానికి వెళ్తున్న జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ని విశాఖ నోవా టెల్ హోటల్ దగ్గర అడ్డుకుని పోలీసులు అరెస్టు చెయ్యడాన్ని తీవ్రంగా జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా ఖండించారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీ భవనానికి వాస్తు కోసం ప్రజలు నడిచే రోడ్డును ఎలా మూసివేస్తారు అని ప్రశ్నించడానికి వెళ్తే అడ్డుకోవడం పిరికి పంద చర్య అని తెలిపారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో నిరసనలు తెలిపే అవకాశం లేదా ఆంధ్రలో రాజా రెడ్డి రాజ్యాంగం నడుస్తుందా లేక భారత రాజ్యాంగం నడుస్తుందా అని మండిపడ్డారు. నాదెండ్ల మనోహర్ ని, జనసేన నాయకులుపై పోలీసులు వ్యవహరించిన తీరను తప్పు బట్టారు. మునుముందు ప్రజా సమస్యలపై మరింత బలంగా పోరాటాలను ఈ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఫోటో రైట్ అప్ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జనసేన పార్టీ ఇంచార్జ్

# 24 ఎన్నికల్లో సత్తా చాటుతాం

: అప్ రాష్ట్ర అధ్యక్షులు శీరా రమేష్ కుమార్

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ సత్తా చాటుతామని, ఆ దిశగా నాయకులు కార్యకర్తలు ముందుకెళ్లాలని అప్ రాష్ట్ర అధ్యక్షులు శీరా రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు పార్లమెంటు కోఆర్డినేటర్ నీరు గట్టు నగేష్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పార్లమెంట్ కోఆర్డినేటర్ నీరుగట్టు నగేష్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శీరా రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పార్లమెంటు ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన వాలంటీరి మ్యాపింగ్ విషయంపై సమావేశం చర్చించారు.

జిల్లాలో ఉన్న ఏడు మంది నియోజకవర్గ కన్వీనర్లు ఒక్కొక్క నియోజకవర్గం నుంచి సుమారు లక్ష వాలంటీర్లను చేయాలని, 2024 ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేస్తామని తెలియజేశారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలపతి ,రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బాలసుబ్రమణ్యం, జిల్లా ఏడుమంది నియోజకవర్గ కన్వీనర్లకు గెలుపు దిశగా పయనించాలన్నారు. జిల్లా పార్లమెంట్ కన్వీనర్ నీరుగట్టు నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ కచ్చితంగా గెలిచి తీరుతామని తెలియజేశారు. ముందుగా జిల్లాలో పార్టీ నిర్మాణం కోసం 19 మందితో జిల్లా కౌన్సిల్ ఏర్పాటు నియామక పత్రాలు అందజేశారు.అలాగే అన్ని నియోజకవర్గాల్లో పార్టీని సంస్థాగతంగా నిర్మాణం జరిగిందని ప్రతి కార్యకర్త పార్టీకోసం శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి, నియోజకవర్గ కన్వీనర్ రాజేష్ రాయల్, చంద్రగిరి నియోజకవర్గ కన్వీనర్ లోకేష్ రెడ్డి, శ్రీకాళహస్తి కన్వీనర్ జగదీష్ కుమార్, సత్యవేడు కన్వీనర్ నందిని, సూళ్లూరుపేట కన్వీనర్ పట్టపు రవి,గూడూరు కన్వీనర్ శ్రావణ్ కుమార్, వెంకటగిరి కన్వీనర్ ఎంబి రాజు, సర్వేపల్లి కన్వీనర్ జైపాల్, రాష్ట్ర నాయకులు కోడివాక చందు, జిల్లా నాయకులు నరసింహారెడ్డి, వైద్య విభాగం డాక్టర్ సుధీర్, లీగల్ సెల్ విజయకిరణ్, సోషల్ మీడియా సుభాష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.



# వరద బాధితులకు బియ్యం నగదు పంపిణీ

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న శ్రీకాళహస్తి ప్రాజెక్ట్ వీధి ఎస్టి కాలనీ వరద బాధితులకు నిత్యవసర సరుకులు బియ్యం, ఆయిల్, పప్పులను ప్రభుత్వం తరఫున శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు పంపిణీ చేశారు. ఆర్థిక సహాయం క్రింద ఒక వ్యక్తి ఉన్న కుటుంబానికి 1000 రూపాయలు, ఇద్దరు ఉన్న కుటుంబాలకు 2000 రూపాయలు, ఇద్దరి కన్నా ఎక్కువ ఉన్న కుటుంబాలకు 2500 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీపవిత్ర రెడ్డి మాట్లాడుతూ
మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న నియోజకవర్గం ప్రజలకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం వారి కావల్సిన నిత్యవసర సరుకులను



**వరద బాధితులకు బియ్యం నగదు పంపిణీ చేస్తున్న వైయస్సార్ పార్టీ నాయకులు**

పంపిణీ చేశామని, గతంలో ఉన్న ప్రభుత్వం ఎప్పుడు వరద ముప్పుతో బాధలు పడుతున్న ప్రజలని ఆదుకున్న దాఖలాలు లేవని ,కానీ నేడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వరద బాధితులను ఆదుకునేందుకు ఆర్థిక సహాయం అందజేయడంతో అకాల వర్షంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ ఆర్థిక సహాయం ఆసరాగా నిలబడుతుందని, ప్రజలను సకాలంలో ఆదుకున్న ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గం ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా మన శాసనసభ్యులు అందుబాటులో ఉంటారని, ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా వెంటనే బియ్యపు మధుసూదన్ కి సమాచారం అందజేస్తే వారికి కావాల్సిన సహాయక చర్యలు అందజేస్తామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు భరత్ రెడ్డి, జయకృష్ణ రెడ్డి, శంకర్, మున్నా స్వామి, అయ్యప్ప, సతీష్, క్రిష్ణ, కార్తిక్, చెంచమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు పర్యవేక్షణలో భక్తులకు సుదర్శనం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :**
దక్షిణ కైలాసమైన తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థం కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో శ్రీకాళహస్తి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. భక్తులు రద్దీ అధికంగా కావడంతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు భక్తులకు సుదర్శనం కల్పించే చర్యలు చేపట్టారు. ఆలయ కంచు కడుపు వద్ద స్వీయ పర్యవేక్షణ చేపట్టి భక్తులకు త్వరగా దర్శనం చేసుకునేలా క్యూలైన్లను పర్యవేక్షిస్తూ సామాన్య భక్తులకు త్వరగా దర్శనం జరిగేలా చేశారు ఆలయ అధికారులను సమన్వయం చేసుకుంటూ సామాన్య భక్తులకు విఐపి లకు ఇబ్బంది లేకుండా ఎవరైనా క్యూ లైన్ లోనే వెళ్లి దర్శనం చేసుకునే విధంగా పర్యవేక్షణ చేశారు. వివిధ ప్రాంతాలు నుంచి భక్తులు అధికంగా రావడంతో ఆలయంలో విపరీతమైన రద్దీ నెలకొంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, డిప్యూటీ ఈవో వెంకటసుబ్బయ్య, ఏఈఓ ధనపాల్, వన్ టౌన్ సిఐ అంజు యాదవ్, దేవస్థానం అధికారులు ఎస్పీఎఫ్ సిబ్బంది, హోంగార్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

**పోలీసులారా ... వైసీపీ ని కాదు...**

# ఐపిసి ని ఫాలో అవ్వండి

**- అధికారంలోకి వచ్చాక అందరినీ గుర్తు పెట్టుకుంటాం**

**- నాదెండ్ల మనోహర్ అరెస్ట్ ను ఖండించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**తిరుపతి, మేజర్ న్యూస్ :**




పోలీసులు వైసిపిని కాకుండా ఐపిసిని ఫాలో అవ్వాలన్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అరెస్ట్ ను ఖండిస్తూ ఆయన సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నించారు. వైజాగ్ లో టైకూన్ జంక్షన్ ను మూసివేయడం పై పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ శాంతియుత ఆందోళన చేస్తుంటే అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్నారు. పోలీసులు వైసిపి డ్రెస్ మాత్రమే వేస్కోలేదన్నారు. తెలంగాణా ఎన్నికల్లో ప్రజా తీర్పు ఎలా వుందో అందరూ చూశారన్నారు. వైసిపీ దోపిడీని అందరూ గమనిస్తున్నారని తెలిపారు. వైసిపి నాయకులు ఒక్క ఛాన్స్ అని చెప్పి రాజకీయాల్లోకి వచ్చి దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలపై ఏనాడు నోరు విప్పలేదన్నారు. మంత్రులకు వాళ్ల శాఖలపై కూడా పట్టులేదన్నారు. ప్రజలు వైసిపి వ్యతిరేఖ ఓటు వేసేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. పోలీసులు అక్రమంగా కేసులు పెడుతున్నారని, తాము అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరినీ గుర్తు పెట్టుకుంటామని హెచ్చరించారు. వైసిపి నాయకులతో పాటు, రాజ్యాంగబద్దంగా ప్రవర్తించని వారికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. వడ్డీతో సహా తిరిగి ఇస్తామన్నారు. పవన్ కళ్యాణ్ పెట్టే డిమాండ్ లు వ్యక్తిగతంగా ఉండవని, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయన ఎందాకైనా వెళతారన్నారు. రాష్ట్రాన్ని గెలిపించాలని పవన్ కళ్యాణ్ తపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అసెంబ్లీ ఇంఛార్జి కిరణ్ రాయల్, తిరుపతి నగర అధ్యక్షులు రాజా రెడ్డి, కొండా రాజ మోహన్, తిరుపతి ప్రధాన కార్యదర్శి దినేష్ జైన్, రాజేష్ ఆచారి, నగర కమిటీ సభ్యులు మనోజ్ కుమార్, హిమవంతు, రమేష్, రుద్ర కిషోర్ రెడ్డి, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎన్జీరంగాలో అంతర్ కళాశాల క్రీడలు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ రెండో విడత అంతర కళాశాలల క్రీడలు, ఆటలు, సాహిత్య, సాంస్కృతిక సమ్మేళనం- 2023-24 ను తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల వేదికగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయినట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకరరెడ్డి తెలిపారు. ఈనెల 12 నుంచి 15 వరకు తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో జరిగే ఈ సమ్మేళనానికి ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ, వ్యవసాయ ఇంజినీరింగ్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలకు చెందిన 678 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటారని ఆయన వివరించారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ డీన్ ఆఫ్ స్టూడెంట్ ఆఫైర్స్ డాక్టర్ పి.సాంబశివరావు అధ్యక్షతన జరిగే ఈ క్రీడా, సాంస్కృతిక, సాహిత్య సమ్మేళనం ప్రారంభోత్సవ సమావేశానికి ముఖ్యఅతిథిగా శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ. డి. భారతి, గౌరవ అతిథిగా డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జి.కరుణాసాగర్, తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సి.రమణ హాజరవుతారని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకరరెడ్డి స్పష్టం చేశారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# గోశాలకు ఆవు దూడ, గోసంరక్షణకై పది వేల రూపాయలు విరాళం



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలోని గోశాలకు శ్రీకాళహస్తి వాస్తవ్యులు రాజేశ్వరి కుటుంబం కుటుంబ సభ్యులతో కలిసి ఆవు దూడ, గోసంరక్షణకై పది వేల రూపాయలు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం లిధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానంనకు విరాళంగా అందించారు. వారికి కుటుంబ సభ్యులుకి తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మీ కుటుంబ సభ్యులు ఉండాలని కోరారు, అనంతరం వారికి ఆలయ ఛైర్మన్ ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించి స్వామి-అమ్మవార్లు శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోశాల సిబ్బంది, గోశాల అర్చకులు గోవింద శర్మ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా కలెక్టర్ దృష్టికి అవిలాల సానప్ప కాలనీ భూ వివాదం

**తిరుపతి,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన స్పందన కార్యక్రమంపై గల నమ్మకంతో,అవిలాల సానప్ప కాలనీ హరిజనవాడ గ్రామస్తులు తిరుపతి జిల్లా కలెక్టర్ దృష్టికి కబ్జాలకు తెగబడుతున్న భూ బకాసురుడిపై ఫిర్యాదు చేసి సర్వే నెం 242/B హథీరాంజీ మఠం భూములు,సర్వేనెంబర్ 146 ప్రభుత్వ భూమిని కబ్జా చేయడమే కాకుండా ప్రహరీ గోడ కూడా నిర్మించుకున్నారు.ఏదేచ్ఛగా సాగుతున్న భూబాగోతం గురించి పూర్తి ఆధారాలతో సహా తిరుపతి జిల్లా కలెక్టర్ కు స్థానిక ప్రజలు తెలియజేశారు.కబ్జాదారులు నిర్మించిన ప్రహరీ గోడ ఆనుకుని ఉన్న కాలనీ వాసుల సుమారు 25 సంవత్సరాల పైగా అనుభవంలో ఉన్న కొంత భూమిని కూడా ఆ కబ్జాదారుడు తన పలుకుబడితో కబ్జా చేసే ప్రయత్నిస్తున్నాడు అని తిరుపతి జిల్లా కలెక్టర్ కి లికిత పూర్వకమైన ఫిర్యాదును ఈరోజు అవిలాల సానప్ప కాలనీ హరిజనవాడ గ్రామస్తులు అందజేశారు.అవిలాల సానప్ప కాలనీ హరిజనవాడ గ్రామస్తులకు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమస్య పరిష్కారం కొఱకు హామీ ఇస్తూ,తిరుపతి ఆర్ డి ఓ కు సమస్య పరిష్కారం కొఱకు ఆదేశాలు అందించడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు.